తేది: 13.03.2017

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎమెనో భవనంలో కన్నడ విభాగం డా.బి.యస్.శివకుమార్ సంచాలకులుగా "South Indian Theatre and Contemporary Trends" అన్న అంశంపై సోమవారం రెండు రోజుల జాతీయ సదస్సును ప్రారంభమైంది. ఈ సదస్సుకు గౌరవ అతిథిగా కన్నడ విశ్వవిద్యాలయం మాజీ ఉపాధ్యక్షులు ఆచార్య బి.ఎ.వివేక్‌రాయ్ విచ్చేసి స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ద్రావిడ విశ్వవిద్యాలయం తక్కువ వ్యవధిలోనే బాగా అభివృద్ధి చెందిందన్నారు. ఆధునిక ద్రావిడ రంగస్థలం అనేది ప్రాచీన సంప్రదాయ ద్రావిడ రంగస్థలం మీద ఆధారపడి వుందని పేర్కొన్నారు. విశ్వమానవ సౌభ్రాతృత్వము, సంస్కృతి, ఆధునిక సమాజంలో రంగస్థలం ద్వారా పెంపొందించవచ్చున్నారు. కులం, లింగ, భాషా భేదాలను రూపుమాపవచ్చున్నారు.

ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన ద్రావిడ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు మాట్లాడుతూ.. మానవ జీవితానికి అర్థం తెలుసుకుని, విద్యా విధానాలలో కొత్త పద్ధతులకు నాంది పలకాలన్నారు.

ఈ సదస్సులో కీలపకోపన్యాసం ప్రముఖ కన్నడ విమర్శకులు ఆచార్య టి.పి.అశోక్ మాట్లాడుతూ... సమకాలీన రంగస్థలం అనేది పురాణాలను సమకాలీన అంశాలతో మేళవించి ప్రదర్శిస్తే అత్యద్భుతంగా వుంటుందని చెప్పారు. కర్ణాటకకు చెందిన రంగాయణ గురించి సోదాహరణంగా వివరించారు.

ఈ సదస్సులో సంచాలకులు డా.బి.యస్.శివకుమార్, డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, డా.జయలలిత, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




